పత్రికాప్రకటన కాకినాడ, 1.5.2018

జిల్లాలో ఏపి ఫైబర్ నెట్ సేవల విస్తరణ ప్రక్రియను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఏపిఎస్ఎఫ్ఎల్ ప్రతినిధులను కోరారు.

మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఏపి స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో తమ చాంబరులో సమావేశమై జిల్లాలో ఫైబర్ నెట్ వ్యవస్థ విస్తరణ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు జిల్లాలో ఇప్పటి వరకూ 14,500 ఆప్టికల్ ఫైబర్ కేబుల్ కనెక్షన్లు కల్పించామని, అలాగే 84 పాఠశాలలు, 168 గ్రామ పంచాయితీలు, 84 ప్రభుత్వ కార్యాలయాలకు ఫైబర్ నెట్ ఏర్పాటు చేసామన్నారు. ప్రతి నెల 20 వేల కనెక్షన్లు కల్పించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, అయితే స్థానిక యంఎస్ఓలు, ఎల్సిఓల నుండి ప్రతికూలత, సహాయ నిరాకరణ ఎదురౌతున్నాయని జిల్లా కలెక్టర్‌కు నివేదించారు. ఫైబర్ నెట్ సంస్థ ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేసి , విస్తరణ పనులును మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు.

ఈ సమావేశంలో ఏపి స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెట్ మార్కెటింగ్ మేనేజర్లు పాండురంగారావు, సత్యన్నారాయణ, మెయింటినెన్స్ ఇన్‌చార్జి విజయకుమార్, జడ్‌పి సిఈఓ ఆర్‌గోవి ందరావు,సమాచారశాఖ డిడిఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)